

# కోతలు చేతలు

సబెల్ల గంగాధరరెడ్డి

"ఏమండోయ్! మిమ్మల్నే. అబ్బబ్బ మీకు ఆ రాతలేకాని నేను చెప్పేది ఏమీ వినిపించుకోరు కదా!" శాంతమ్మగారు పెద్దగా నోరు చేసుకొని అన్నారు శ్రీవారితో.

"ఎందుకలా అరుస్తావు గాడిదలాగ, నీవు చెప్పదలచుకున్నదేదో చెప్పెయ్యరాదు. నన్ను ఒక్క క్షణమైనా ప్రశాంతంగా ఉండనీయవుగదా!" విమర్శకశిరోమణి, కవికుమార్ బిరుదాంకితులైన ఆదిరాజుగారు ఒకించుక రాసే రాసే కలాన్ని ఆపి అన్నారు.

శాంతమ్మగారు గొల్లున ఏడ్వడం మొదలెట్టారు. ముక్కు చీది కన్నీళ్ళు తుడుచుకొని "చివరకు ఈ సంసారం ఇలా తగలడింది. ఇంట్లో ఎదిగిన ఆడపిల్లలు ఉన్నారు. పెళ్ళి చెయ్యాలి. ఈడొచ్చిన అబ్బాయి ఉన్నాడు. వాడిని ఒకింటి వాడిని చేద్దామని ఇంటికి పెద్ద అయిన మీ కేమీ చింతలేకపోతే, నేను ఆడదాన్ని ఏమిచెయ్యగలను? మీరు. మీ రాతలే గాని పెళ్ళాం పిల్లల గొడవ ఏమీ అక్కరేదనుకుంటా?" శాంతమ్మగారు అన్నారు.

కవికుమార్ ఆదిరాజుగారు అంతా శ్రద్ధగా విని "ఇంతకీ నువ్వనేది పెద్దమ్మాయి సావిత్రి పెళ్ళి విషయమేనా? వీరభద్రయ్యగారి అబ్బాయికి మన అమ్మాయి నచ్చిందట అతనికి మనఅమ్మాయిని చేసుకోవటానికి ఏమీ అభ్యంతరం లేదట. కాని కవిగారు కొంచెం ఆగారు.

"ఆఁ? కానీ ఏమిటండీ మధ్య? అబ్బా ఇష్టమైతే మరి ఆలస్యం ఎందుకు? మన అ యికి కూడా ఆ అబ్బాయి నచ్చాడట. కన వెంటనే వీరభద్రయ్యగారితో మాట్లాడి ఓ మ ముహూర్తం పెట్టెయ్యరాదు. ఈ నూఘమా

లోనే దాని పెళ్ళి చేసెయ్యాలి, దానితోటి పిల్లలందరు పెళ్ళిళ్లు చేసుకుని కాపరాలు చేసుకుంటుంటే యిది ఇంకా పుట్టింట్లోనే పడివుండటం నాకేమీబాగోలేదు" కాంతమ్మగారు పెద్దమ్మాయి పెళ్ళి చేసెయ్యా లనే ఆదుర్దా వ్యక్త పరచారు.

ఆదిరాజుగారు శ్రీమతి మాటలు విని. చిరునవ్వు నవ్వేరు. "పిచ్చిదానా నీకు వంటావార్పు తప్ప లోకజ్ఞానం బొత్తిగా లేదు. అబ్బాయికి అమ్మాయి, అమ్మాయికి అబ్బాయి నచ్చినంత మాత్రాన పెళ్ళిళ్ళయి పోతాయా! కట్నా లుండక్కర్లేదా! వీరభద్రయ్యగారు ఆరు వేలు కట్నం అడుగుతున్నారు. అన్ని వేలు నేను యివ్వలేను. ఏదో మూడువేలు అయితే కష్టంమీద ఇస్తాను అని బ్రతిమాలాను. కాని ఆయననేమిరా ఒక్క మెట్టు కిందికి దిగనన్నారు.

నేడు పెళ్ళిళ్ళు యువతీయువకుల ఇష్టాయిష్టాల మీద లేవే- కట్నాల మీదనే వుంది అంతా. నేడు సంఘంలో కట్నం తీసుకోకుండా వివాహం చేసుకొనే యువకులు కొదవయ్యారు. నేడు సంఘం కుల. మతాలతోటి. పేద ధనిక వర్గాలతోటి కుళ్ళిపోతోందే! నీకేమితెలుసు! ఇంట్లో కూర్చుని వంట చేసుకొనే. దానికి" కవిగారు యువకుల దగ్గర్నుంచి సంఘం వరకు దూసేశారు.

"వీరభద్రయ్యగారు ఆరువేలు కట్నం అడిగారా?" కాంతమ్మగారు ఆశ్చర్యాన్ని వ్యక్త పరిచారు.

"ఆఁ! ఆరువేలు! ఒకటి, రెండు కాదు. అందుకే నేను వాళ్ళతో ఇక వియ్యం అందుకునే తలంపు మానుకున్నాను" అన్నారు ఆదిరాజుగారు.

"అలాగైతే ఎలాగండీ? మరో సంబంధం ఏదో చూడాలి గాని బొత్తిగా మడిగట్టుకొని ఇంట్లోనే కూర్చోవటం ఏమీ బాగోలేదు. ఏమైనా మన పెద్దమ్మాయి పెళ్ళి కూడ ఈ సంవత్సరంలోనే చేసెయ్యాలి" కాంతమ్మగారు శ్రీవారికి విన్నవించుకున్నారు.

"వాడికేమే లక్షణంగా యం. యస్సి. వస్తుశాఖలో ప్యాసై లెక్చరర్ ఉద్యోగం చేసుకుంటున్నాడు. వాడి గొడవ నాకు లేదు. వాడు బుద్ధిమంతుడు, నలుగురికీ ఆదర్శ ప్రాయుడు. రంగారావుగారు వాళ్ళమ్మాయిని వాడికి ఎలాగు ఇస్తామన్నారు." ఆదిరాజుగారు పెద్ద కుమారుణ్ణి ఒకింత ప్రశంసిస్తూ అన్నారు.

"అయితే మన పెద్దమ్మాయి విషయంకూడ కొంచెం చూడండిమరి. రెండోపిల్లకూడ ఎదిగి కూర్చుంది పెళ్ళికి. ముందు పెద్దదానికయితే రెండోదాని విషయం ఆలోచించవచ్చు" కాంతమ్మగారు అన్నారు.

'అలాగేలే' ఆదిరాజుగారు తల పంకించారు.

కవిగారు ఒకసారి గట్టిగా ఊపిరిపీల్చుకున్నారు చేతిలో వున్న కలంవంక ఒకసారి చూశారు. అది ఆయనపాలిట గాండీవంలా కన్పించింది. దానితో సంఘాన్ని దుయ్యబట్టాలి. వరకట్నాన్ని తీవ్రంగా ప్రతిఘటించాలి. కులమతభేదాలను ఖండించాలి అనుకున్నారాయన.

అప్రయత్నంగా ఆయనకళ్ళు ఎదురింటిమీద పడ్డాయి. భిక్షానికి వచ్చిన ఒక ముష్టివాణ్ణి ఎదురింటాయన కసరికొట్టాడు. వేళా పాళా తెలియని ముష్టివెధవలు అని చీదరించుకొన్నాడు. ఆ దృశ్యం అంతా కవిగారి కన్నులలోపడింది. ఆయన ఒకింతక వాపోయారు. ప్రజలలో దయా దాక్షిణ్యాలు సన్నగిల్లిపోతున్నాయని బాధపడ్డారు. ఆయన 'నేటి ప్రజలు - దానధర్మాలు' అనే శీర్షికమీద ఓ పెద్ద విమర్శ చేయాలని ఆలోచించారు.

ఇంతలో ఆదిరాజుగార్కి ఇంటి పనిమనిషి మాటలు వినబడి "అప్పలమ్మా ఇలారా!" అని పిలిచాడు. అప్పలమ్మ వచ్చి "ఏం బాబుగారు" అని వినయంగా అయ్యగారి ఎదుట నిలబడింది.

"ఏం అప్పలమ్మా- ఇప్పుడా నీవు రావడం? ఇంత ఆలస్యంగానా? కుళాయిలో వారే ఆ కొన్ని నీళ్ళు కారిపోయినతర్వాత నీవు వచ్చి ప్రయోజనం ఏమిటి? మా అమ్మాయిలే నీళ్ళు పట్టుకున్నారు గదులు తుడుచుకొన్నారు.ఇంక నీ వెందుకుమాకు-


శ్రీ పాండురంగా యింజనీరింగ్ కంపెనీ.

పాండురంగా ఎంటర్‌ప్రైసెస్.

మా వద్ద

"సిల్విక్రీటు" తెల్లశిమెంటు, "కలరుక్రీటు" రంగుశిమెంటు, "వాటర్‌ప్రూఫ్" శిమెంటు కాంపౌండు,

"స్నోనం" రంగులు, శానిటరీ సామానులు (ఆంధ్ర గవర్నమెంటువారి తయారీ)

"ఎవరెస్టు" శిమెంటు డోర్యా రేకులు - సాదా శిమెంటురేకులు - సెప్టిక్ టాంకులు

శిమెంటు గొట్టాలు వగైరా - బీడుపంపులు వగైరా - మట్టిగొట్టాలు వగైరా

(Cast Iron Pipes etc.) (Stoneware Pipes etc.)

మొజాయిక్ పనులకు కావలసిన అన్ని రంగుల చిప్స — తెలుపు మాగ్నెసైటు పౌడరు — అన్నిరకముల ఆక్సైడు రంగులు

డిస్టెంపరు వార్నీషు — ఎనామిల్ రెడీమిక్చరు రంగులు — R. C. C. Spun Pipes.

హెడ్డాఫీసు : గాంధీనగర్, విజయవాడ - 3. Phone : 3785

బ్రాంచిలు : ప్రకాశం రోడ్డు, విజయవాడ-2. Phone : 5176. :: జి. ఎన్. టి రోడ్డు, ఏలూరు. Phone : 536.

ఇలా అయితే నీవు మాకు అవసరంలేదు" ఆదిరాజుగారు పనిమనిషిని గట్టిగా కూకలేశారు.

"ఈ రోజుకే బాబూ ఆలస్యం అయిపోయింది. రోజూ పెందలాడే 'వస్తున్నాను కదండీ. అవతల వీధిలో కూడ ఓ ఇల్లు వప్పుకున్నాను. అక్కడ నుంచి రావటం కొంచెం ఆలస్యం అయింది. ఏదో నాలుగు కొంపలు చేసుకోకపోతే నాకు పొట్టెళ్లదు బాబూ" అప్పలమ్మ దాని కష్టసుఖాలు అది చెప్పుకుంది.

"ఏమో ఆ సోది అంతా నాకనవసరం. మాకు నీవు వేళకు వస్తే రా 'లేకుంటే' మానేయ్. ఇంకొకళ్ళని ఎవరినైనా చూసుకుంటాం" ఆదిరాజుగారు దాని కష్టసుఖాల గొడవ త్రోసిపుచ్చి కోపంగా అన్నారు.

"అయ్యో బాబు అంత మాట అనకండి. ఈసారికి క్షమించండి, ఇకనుంచి పెందరాళే 'వచ్చేస్తాను" దీనంగా వేడుకొంది అప్పలమ్మ.

"అయితే లోపలకు తగలడు. అమ్మగారు పని ఏదైనా చెప్తే చెయ్యి. జీతం డబ్బులకి మాత్రం నెల అవకుండానే ముందు వచ్చి పట్టుకొని పోతావ్" ఆదిరాజుగారు కోప్పడ్డారు అప్పలమ్మ మీద.

"పోస్టుసార్" అంటూ ఈవినింగ్ పోస్టుమాన్ కొన్ని ఉత్తరాలు తెచ్చి ఆదిరాజుగార్కి ఇచ్చి వెళ్ళిపోయాడు. ఆదిరాజుగారు ఒక్కొక్కటే ప్రం ఎ్రడస్సులు చూస్తూ ఎక్కడనుంచి వచ్చినవీ పరిశీలించసాగారు.

ఆయన ముందు రంగారావుగారురాసిన ఉత్తరం తీసి చదువుకొన్నారు. ఆదిరాజుగార్కి చెప్పలేనంత ఆనందం ముంచుకొచ్చింది. ఆయన శ్రీమతిని పెద్ద కేకలేసి పిలిచారు. "ఏమండీ పిలిచారా?" అంటూ శాంతమ్మగారు వచ్చారు. "ఆ! పిలిచాను! రంగారావుగారు ఉత్తరం రాశారు" అన్నారు ఆయన.

"ఏమని రాశారు? వాళ్ళమ్మాయిని మన అబ్బాయికి ఇస్తామన్నారా?" శాంతమ్మగారు ఆతృతగా అడిగారు.

"ఆ! విశేషంగా-మనవాడికేమే! మహారాజులా వుంటాడు. వాడివి అన్నీ నా పోలికలే, వాడికి పదివేలు కట్నం ఇయ్యగలమని కూడ రాశారు. వచ్చే వారం మన ఇంటికి వస్తున్నామని కూడ రాశారు. కట్నం పదివేలే! పదివేలు!!" కుమారునికి పదివేలు కట్నం వస్తుందనటంతో సంతోషంతో చంకలెగ రేస్తూ మరీ చెప్పారు శ్రీమతికి ఆదిరాజుగారు.

"అయితే మనబ్బాయికికూడ ఒక ఉత్తరంరాసి చూడండి. వాడు ఏమంటాడోమరి." శాంతమ్మగారు శ్రీవారితో అన్నారు.

"నీ తలకాయి. వాడు ఏమంటాడు? నేను చెప్పినదే వాడికి వేదవాక్కు. నేను ఎంత అంటే అంతే వాడు. నామాట ఎప్పుడైనా వాడు జవదాటాడటే! నేను ఈ సంబంధం ఒప్పుకుంటే వాడు ఒప్పుకున్నట్టే" ఆదిరాజుగారు కుమారరత్నంపైగల నమ్మకాన్ని వ్యక్తపరచారు.

"సరే మీ ఇష్టం, అన్నట్లు అబ్బాయి దగ్గర్నుంచి ఏమీ ఉత్తరం రాలేదా?" అడిగింది శాంతమ్మగారు.




"నీవు ఉరి తీయబడేలోపు ఆఖరి కోరిక కోరుకోవోయ్ - తీరుస్తాము."

"నాకు చనిపోయేముందు మామిడిపళ్ళు తినాలని వుందండీ.!"

"నీ తలకాయె! మామిడిపళ్ళు వేసవి కాలంలో వస్తాయ్! ఇది శీతాకాలం మాత్రమే."

"అప్పటిదాకా వుంటాలెండి సార్!"

"ఇదిగో వచ్చింది. ముందు రంగారావుగారిపెళ్ళి విషయం ఏం రాశారో అని అది చదివాను. మన అబ్బాయి రాసింది చదువుతాను విను. అయినా వాడి తలకాయ వాడేమి రాస్తాడు? రోజూ, నేను ఆరోగ్యంగానే వున్నాను. హోటల్ మెతుకులువంటబడుతున్నాయ్. మీరేమీ నన్నుగురించి కంగారుపడకండి అని రాస్తాడు. పాతపాటేగా" అంటూ ఆదిరాజుగారు తనయుని ఉత్తరం చింపి చదవనారంభించారు.

ఆయన ఉత్తరం కంగారుగా చదివి "కొంప మునిగిపోయిందేవ్" అని ఒక్క గావుకేకవేశారు.

"అయ్యో ఏమయిందండీ! అబ్బాయికి ఏ ఆపదా రాలేదు కదా?" శాంతమ్మగారు గాబరా పడిపోయారు.

"వాడికేమే విశేషంగా వున్నాడు. నీ సుపుత్రుడు గొప్ప ఘనకార్యం చేశాడే! ఎవరో సహలెక్చరర్ అట. నాన్సీ అనే క్రిష్టియన్ అమ్మాయిని లవ్ మేరేజి చేసుకున్నాను నాన్నగారు. మీరు అభ్యుదయ భావాలు కలవారు కాబట్టి నేను చేసిన పనిని మీరు హర్షిస్తారని తలుస్తాను. నేను, మీ కోడలు సమేతంగా వచ్చే సెలవుల్లో ఇంటికి వస్తాను. మమ్మలను ఆశీర్వదిస్తారుకదూ! అని అఘోరించాడే ఉత్తరంలో. అయ్యో బాబోయ్! నా చేతికి అందే పదివేలు రూపాయల కట్నం పాడుచేశాడే ఆ చండాలుడు" అని విమర్శకశిరోమణి, కవికుమార్ ఆదిరాజుగారు నెత్తి - నోరు బాదుకుంటూ కుర్చీలో కూలబడిపోయాడు.

అసలే ఆకాశం మబ్బుగా ఉంది. దానికి సాయం పెనుగాలి వీచింది. విమర్శకశిరోమణి, కవికుమార్ బిరుదాంకితులైన ఆదిరాజుగారి కాగితాలు అన్నీ ఆ గాలికి ఎగిరిపోయాయి.

నిర్మలమనస్సుతో అన్నింటిని తలుపుచాటునుండి పరికిస్తున్న ఆదిరాజుగారి పెద్దమ్మాయి సావిత్రి చేతికి గాలికి ఒక కాగితం ఎగిరివచ్చి పడింది. మరోగాలి రెప్పకు అన్నగారు రాసిన ఉత్తరం కూడ ఎగిరివచ్చి ఆమె చేతికి దొరికింది.

ఆమె అప్రయత్నంగా ఆ కాగితంలోని కొన్ని వాక్యాలు చదివింది. "నేటి యువకులు వరకట్నం తీసుకోకుండా వివాహాలు చేసుకోవాలి. సాహసంతో ముందడుగు వేయాలి. వర్ణాంతర, మతాంతర వివాహాలు ప్రోత్సహించబడాలి. డబ్బు. డబ్బు - ఈ పిశాచాన్నుండి మానవుడు విముక్తుడు కావాలి. బ్రతికిన నాలుగురోజులు ఆదర్శంగా జీవించాలి..." ఆమె ఇక చదవలేకపోయింది. ఆమె కళ్ళనుండి కన్నీళ్లు జలజలా రాలాయి.

అవి తండ్రిగారి నిత్యజీవితంలో కాగితాల మీదనే కాని కార్యరూపంలో ఎప్పుడూ కన్పించని అర్థంలేని రాతలకు అశ్రువులా లేక రాతలలోకాక చేతలలో చేసి చూపించిన అన్నగారి ఆదర్శానికి ఆనందబాష్పాలో! ★

మన ఆనందమునకు పరమావధి పూర్ణారోగ్యము, నిరోగమయిన శరీరము ఆనంద నిలయము. వ్యాధిని ప్రేరేపించు శక్తులు అనంతము- వాటితో పోరాడి గెల్చుటకు
అంబేశ్వర ఆయుర్వేద ఫార్మసీ (రిజిష్టర్డు)
హెడ్డాఫీసు: మారుటేరు, ప.గో.జిల్లా, (ఆం.ప్ర)
వారి మందులు పూర్తిగా ఆధారపడదగినవి. వెంటనే వ్రాసి సుఖింపుడు.
బ్రాంచి ఆఫీసు: విజయవాడ, బీసెంటురోడ్, L.I.C. ఆఫీసు ఎదురుగా.